క్లుప్తంగా

నేడు బోనాల ఉత్సవాలు

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పట్టణంలోని కట్టమైసమ్మ ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ తెలిపారు. సాగర్ రహదారిపై అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

వైభవంగా కాటమయ్య బోనాలు



బోనమెత్తిన మహిళలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రంలో కాటమయ్య బోనాలు శనివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల శిగాల నడుమ ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఈ ఉత్సవాల్లో గ్రామ మాజీ సర్పంచ్‌లు శేఖర్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, నాయకులు జంగయ్య, కోఆప్షన్ సభ్యులు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి సన్మానం



కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీజేపీ నాయకులు

తలకొండపల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని బీజేపీ నేతలు అభినందించారు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ బక్కి కుమార్ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వారి వెంట నాయకులు మహేశ్, లక్ష్మణ్, జంగయ్య, రమేశ్ తదితరులున్నారు.



ఇబ్రహీంపట్నం: తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డు దుస్థితి



కడ్తాల్: రావిచేడ్-పడకల్ రోడ్డుపై గోతుల్లో నిలిచిన నీరు

చినుకు.. వణుకు

- కూలిన ఇళ్లు
- ఆగమైన రహదారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు ఆగమాగమయ్యాయి. కాలనీలు బురదమయమయ్యాయి. గుంతల రోడ్లపై ప్రయాణించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్లు అధ్వానంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నడిచేందుకు సైతం జనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - సాక్షి,నెట్‌వర్క్



కడ్తాల్: మైసిగండిలో కూలిన ప్రహరీ



ఆమనగల్లు: బురదమయమైన శ్రీనివాస కాలనీ రోడ్డు



ఆమనగల్లు: కల్యాణి గార్డెన్స్ సమీపంలో రోడ్డుపై నిలిచిన బురద

దివ్యాంగుల పెన్షన్ జీఓ విడుదల చేయాలి

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి

ఇబ్రహీంపట్నం: పెంచిన దివ్యాంగుల పెన్షన్ల జీఓను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, కోశాధికారి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో జూన్ 9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ మరో రూ.1000 పెంచుతున్నట్లు ప్రకటించారన్నారు. జూలై నుంచి ప్రతీ దివ్యాంగుడికి పెరిగిన పెన్షన్‌ను కలిపి రూ.4,016 ఇస్తామని తెలిపి 45 రోజులు గడిచినా అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటి వరకు దీనిపై ప్రభుత్వం జీఓ ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే జీఓ విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

స్పందించకుంటే ఆమరణ దీక్ష చేస్తాం

జేఏసీ నాయకుడు రేణురెడ్డి

తలకొండపల్లి: ప్రభుత్వం స్పందించి గట్టు ఇప్పలపల్లి మండల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆమరణ దీక్ష చేపడతామని జేఏసీ నాయకుడు రేణురెడ్డి అన్నారు. మండల ఏర్పాటుకు వీరు చేపట్టిన దీక్షలు శనివారంతో 20 రోజులకు చేరాయి. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గట్టు ఇప్పలపల్లి మండల ఏర్పాటులో వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, మల్లయ్య, రాములు, నరహరి, రామచంద్రయ్య, మల్లేశ్, మోహన్, యాదయ్య, పవన్ వాల్మీకి, జంగయ్య, అశోక్, మాజీ సర్పంచ్ జంగమ్మ, ఆంజనేయులు, మైసయ్య, దామోదర్, బాలస్వామి, పాండు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి పాల్గొన్నారు.

పొలాలకు నక్షదారి చూపండి

కడ్తాల్: మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ సమీపంలో సర్వే నెంబర్ 120లో బీరప్ప ఆలయంతో పాటు, గ్రామానికి చెందిన 50 కుటుంబాలకు చెందిన భూములున్నాయని ఆ భూములకు వెళ్లేందుకు నక్షదారి చూపాలని కర్కల్‌పహాడ్ కురుమ సంఘం నాయకులు ఇన్‌చార్జి తహసీల్దార్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్కల్‌పహాడ్ కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. నక్షదారి చూపాలని ఏడేళ్లుగా సంబంధిత అధికారులను కోరినా సమస్య పరిష్కరించడం లేదన్నారు. మా పొలాలకు వెళ్లే దారిలో సర్వే నెంబర్ 46, 45, 120లలో ఇతర రైతులు, మా పొలానికి వెళ్లకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఇక్కడిని నుండి దారిలేదని భయపెడుతున్నారని వెంటనే సర్వే చేసి నక్షదారిని చూపాలని కోరారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కురుమ సంఘం నాయకులు

గ్రామీణ ప్రాంతాలకు 'లయన్స్' సేవలు

క్లబ్ నూతన అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్



ప్రమాణ స్వీకారం చేస్తున్న వెంకటేశ్వర్లుగౌడ్

ఆమనగల్లు: గ్రామీణ ప్రాంతాలకు లయన్స్ క్లబ్ సేవలను విస్తరిస్తామని నూతన అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని డీఎంకే ఫంక్షన్‌హాల్‌లో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ 38వ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ మాజీ మల్టీపుల్ చైర్మన్ సందడి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కార్యదర్శిగా గోవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా కొర్వి వెంకటయ్య, కోఆర్డినేటర్‌గా వీరబొమ్మ భిక్షపతి, పీఆర్‌ఓగా పాషా, పలువురు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్‌క్లబ్ సభ్యులుగా నూతనంగా చేరిన అయిల శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్‌రావు, కొత్త పాండు, మోత్యానాయక్, వెంకటయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్‌లచే లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేందర్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ.. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామన్నారు. తలకొండపల్లి మండలం లింగరావ్‌పల్లి గ్రామానికి చెందిన చెవిటి మల్లేశ్ కుటుంబానికి రూ.36 వేల ఆర్థికసాయం అందించారు. పదవ తరగతిలో మెరిట్ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మున్సిపాలిటీకి చెందిన 38మంది పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, ఈ జెనిటిక్ కిట్స్ అందించారు. లియో క్లబ్ అధ్యక్షుడిగా తరుణ్, కార్యదర్శిగా వంశీకృష్ణ, కోశాధికారిగా జగదీశ్‌గౌడ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, రమేశ్‌బాబు, రీజియన్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ సుధీర్‌రెడ్డి, కో చైర్మన్ బాలకృష్ణ, నర్సింహ, మాస్టర్ ఆఫ్ సెర్మనీ డాక్టర్ దామోదర్‌రెడ్డి, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల పాల్గొన్నారు.

అందుకే.. అవిశ్వాసం



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యురాలు సరితనాయక్

- మళ్లీ ఎంపీపీ అయ్యేది గిరిజన మహిళే
- కోనాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు సరితనాయక్

ఆమనగల్లు: మండల పరిషత్ అధ్యక్ష పదవి విషయంలో ప్రస్తుత ఎంపీపీ అనిత ఒప్పందాన్ని విస్మరించినందువల్లే అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చిందని కోనాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు సరితనాయక్ అన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఎంపీపీ అనిత గిరిజన మహిళ అయినందువల్లే అవిశ్వాసం పెట్టారని మాట్లాడడం నాయకులకు తగదన్నారు. ఆమె స్థానంలో మరో గిరిజన మహిళే ఎంపీపీ అవుతుందన్నారు. గత మండల పరిషత్ ఎన్నికల సమయంలో మండల పరిధిలోని ఐదు ఎంపీటీసీ స్థానాలు బీఆర్‌ఎస్‌నే గెలిచిందని ఎంపీపీ పదవి గిరిజన మహిళకు కేటాయించినందున అప్పుడు ఎంపీపీ పదవికి తాను, ప్రస్తుత ఎంపీపీ అనిత పోటీ పడ్డామని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ అగ్ర నాయకుల సూచనల మేరకు మొదటి రెండున్నరేళ్లు ఎంపీపీగా అనిత, మిగత రెండున్నరేళ్లు తాను ఎంపీపీగా ఉండడానికి ఐదుగురు ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్నామని ఆమె గుర్తు చేశారు. ఒప్పంద గడువు ముగిసినా ఎంపీపీ అనిత రాజీనామా చేయలేదని తనకు అవకాశం ఇవ్వలేదని అందువల్లే అవిశ్వాసం పెట్టామని వివరించారు. ఒప్పందం ప్రకారం ఎంపీపీ అనిత పదవికి రాజీనామా చేయాలని ఎంపీటీసీ సభ్యురాలు సరితనాయక్ కోరారు. ఈ సమావేశంలో రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణవేణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి పెద్దపీట

బీఆర్‌ఎస్ నాయకుడు భాస్కర్‌రెడ్డి



ప్రొసీడింగ్స్ అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్


కడ్తాల్: బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని వడ్డెర కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి నాగర్ కర్నూల్ ఎంపీ పి.రాములు మంజూరు చేసిన రూ.5లక్షల ప్రొసీడింగ్స్‌ను వారు కుల సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు మహేశ్, భిక్షపతి, గోపాల్‌రెడ్డి, సత్యం, రమేశ్, యాదయ్య, రవి, వెంకటేశ్, శ్రీను,యాదగిరి, మహేశ్, సల్మాన్, తదితరులున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ తహసీల్దార్ సంతోశ్

తలకొండపల్లి: వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సంతోశ్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న ఇంటిలో ఉండకుండా తమ బంధువులు, తెలిసినవారు, ప్రభుత్వ కార్యాలయాల్లో తలదాచుకుంటూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని చెప్పారు. అత్యవసరమైతనే ఇంటి నుంచి బయటికి వెళ్లాలన్నారు. విద్యుత్ స్తంభాలు, పడిపోయిన లైన్లకు దూరంగా ఉండాలన్నారు. నీటి ప్రవాహంతో ఉన్న కాల్వలు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయవద్దని, చెట్లే విరిగి ప్రమాదాలు జరుగడమే గాకుండా పిడుగులు పడి మృతిచెందే అవకాశాలున్నందున చెట్ల కిందకు వెళ్లొద్దని సూచించారు. మట్టి గోడలు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌ల కిందకు వెళ్లవద్దన్నారు. ఈ నెల 20న 45.8మి.మి, 21న 4.7మి.మి, 22న 18.9 మి.మి వర్షం పాతం నమోదయిందని చెప్పారు.

కర్ణాటక మంత్రులకు అభినందనలు



ప్రియాంక్ ఖర్గేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్ మంగమ్మ, శివకుమార్

తుర్కయంజాల్: కర్ణాటక గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గేను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, పీసీసీ నాయకులు కొత్తకుర్మ శివకుమార్ శనివారం బెంగుళూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



హయత్‌నగర్: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

హయత్‌నగర్: మణిపూర్ దుర్ఘటనను నిరసిస్తూ శనివారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని కుంట్లూర్ చౌరస్తాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఓ జాతికి చెందిన మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని.. హత్యలు, ఆస్తుల ధ్వంసం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ నిందితులను ఇప్పటివరకు గుర్తించకుండా తాత్సారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని.. ఈ ఘటనపై బీజేపీ జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి నవనీత, అధ్యక్షురాలు అరుణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యాదిరెడ్డి, హరిసింగ్ నాయక్, దేవమ్మ, చందన క్రాంతి, రేణుక, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: కొవ్వొత్తుల ర్యాలీ

దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తాం

ఇబ్రహీంపట్నం: మణిపూర్ ఘటనలో దుండగులకు కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలోని దోషులను శిక్షంచకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

మంచాల: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు. శనివారం మంచాల మండల కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిచర్చలు జరుపుతామని జేఏసీ నాయకులను పిలిచి ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి లేరని సాకుతో సమ్మె విరమించాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికులు పట్టుదలతో ధర్నా కొనసాగించి హక్కులు సాధించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఖాజా పాష, భా స్కర్, నాయకులు శంకరయ్య, రవి, సురేశ్, యాదయ్య, జంగ య్య, వెంకటయ్య, దర్శన్, రోశమ్మ, స్వరూప, సుజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణ



కూలీలతో కలిసి నాటు వేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి

పొలం పనుల్లో పొలిటీషియన్

ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం వరినాట్లను వేశారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన యాదగిరి రాజకీయాలతోపాటు, వ్యవసాయంపై మక్కువ. తన వ్యవసాయక్షేత్రంలో కూలీలతో కలిసి వరి నాట్లను వేశారు. - ఇబ్రహీంపట్నం